నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
శనివారం 07 జనవరి 2023

బడి బయట వికలాంగుల కోసం సర్వే



నవతెలంగాణ-గాంధారి

జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకే గాంధారి మండల కేంద్రంలో బడిబయట వికలాంగుల పిల్లల కోసం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే టీచర్స్ పెంటయ్య మాట్లాడుతూ.. మండల కేంద్రంలో సర్వేలో బడి బయట వికలాంగులు లేరని రిసోర్స్ టీచర్ తెలిపారు. కార్యక్రమంలో సాయన్న పాల్గొన్నారు.

కాయకల్ప బృందం పర్యటన



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం కాయకల్ప బృందం సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదే విధంగా ఆసుపత్రి అభివృద్ధిపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కాయకల్ప బృందం సభ్యులు డాక్టర్ మనిప్రకాష్, ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్ర మోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాస్టర్‌ప్లాన్ రద్దుచేసేవరకూ పోరు

- స్పష్టం చేసిన రైతులు
- కామారెడ్డి బంద్ సక్సెస్
- మద్దతు తెలిపిన సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీజేపీ

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

మాస్టర్‌ప్లాన్ రద్దుచేసేవరకూ పోరాటం చేస్తామని రైతులు స్పష్టం చేశారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డి నియోజకవర్గ బంద్‌కు పిలుపునివ్వగా.. బంద్ విజయవంతమైంది. బంద్‌లో భాగంగా నిరసన వ్యక్తం చేసేందుకు రోడ్లపైకి వచ్చిన రైతులను పోలీసులకు ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తూ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. కాగా బంద్‌కు సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీజేపీతో పాటు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. పలువురు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఇక వ్యాపారస్తులు, కిరాణా షాప్ యాజమానులు బంద్‌లో భాగంగా తమ వ్యాపార, దుకాణ సముదాయాలను స్వచ్ఛంధంగా మూసి ఉంచారు.



మూసిఉంచిన దుకాణాలు



పలువురిని అరెస్టు చేస్తున్న పోలీసులు

వివరాలు మెయిన్‌లో..

స్కీమ్‌ల ప్రయివేటీకరణ తగదు

- సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసనలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్కీమ్‌లను ప్రయివేటీకరించడం తగదని వివిధ స్కీమ్‌లలో పనిచేసే కార్మికులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల నిరసనలు చేపట్టారు.

కంఠేశ్వర్ : కేంద్ర ప్రభుత్వం స్కీముల ప్రయివేటీకరించడాన్ని వెంటనే ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, గ్రామీణ ఉపాధి హామీ, ఎహెచ్ఎంలోని వివిధ స్కీన్లు, ఐకేపీవీఓఏలు, సర్వశిక్షా అభియాన్ తదితర 72 స్కీముల్లో దేశవ్యాప్తంగా స్కీమ్ వర్కర్లు పని చేస్తున్నారని తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా ప్రభుత్వ సేవలను గ్రామీణ, పట్టణ, గిరిజన ప్రాంతాలలో ఉన్న అత్యంత పేదలకు అందించడంలో ఈ కార్మికులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని, వీరిలో మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే అత్యధికమంది ఉన్నారని వివరించారు. అత్యంత కీలక పథకాల నిర్వహణలో పనిచేస్తున్న వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ఒకవైపు ఆకాశన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, మరోవైపు చాలీచాలని వేతనాలతో స్కీమ్ వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా స్కీమ్ వర్కర్లు సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ అనేక పోరాటాలు నిర్వహించిందని, ఈ పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీమ్ ప్రైవేటీకరణ ఆపాలని తీర్మానం చేసిందని, ఈ నిర్ణయం జరిగి 5 సంవత్సరాలు దాటిందని, అయినా కేంద్ర ప్రభుత్వం వీటిని అమలు చేయకపోవడం వల్ల స్కీమ్ వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కారం చేయకుంటే రాబోయే కాలంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.స్వర్ణ, ఆశ యూనియన్ జిల్లా కోశాధికారి, రేణుక, యూనియన్ నాయకులు వాణి, సందీప, జరీనా సునీత, విజయ, తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్ : కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న స్కీమ్‌వర్కర్లు

కోటగిరి : పోతంగల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి, కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరసనలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలి..

బోధన్ : ప్రభుత్వ పథకాలలో స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికులను తక్షణమే ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు బోధన్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఐటీయూ జెండా ఎగురవేసి భారీ ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న స్కీం వర్కర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కొరకు కృషి చేయాలన్నారు. కార్మికుల శ్రమ దోపిడీతో కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు లాభం చేకూరుస్తుందని, దేశభక్తి అంటే ప్రజల సంపదను కార్పొరేట్లకు అప్పజెప్పడం కాదని.. దేశభక్తి అంటే దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పెన్షన్ సౌకర్యం మొదలగునవి సమకూర్చడమే అని అన్నారు. అలాగే సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు అంగన్వాడీలను, ఆశావర్కర్లను, ఐకేపీ, మున్సిపల్, పంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక కొలువులను ప్రకటిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను వెట్టి చాకిరి నుంచి విముక్తి చేసి పర్మినెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వి సాయిలు, కృష్ణ, ఎస్.గంగాధర్, అంగన్వాడీ నాయకులు విక్టోరియా రాణి, లావణ్య, రేణుక, వత్సల, ఆశావర్కర్లు దివ్య, సుజాత, విజయలక్ష్మి, శోభ పాల్గొన్నారు.



బోధన్‌లో..

వర్ని : వర్ని, మోస్రా, చందూర్, రుద్రూర్ మండలాలలో నిరసనలు చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రైతుల పక్షాన పోరాడుతాం

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో..

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

మాస్టర్ ప్లాన్ రద్దు కోసం కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని, తక్షణమే మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తున్నట్టు జీవో విడుదల చేయాలని మాజీ మంత్రి షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం ముందు నాయకులు, రైతులతో కలిసి శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల నిరసన వ్యక్తం చేసినా కలెక్టర్ వినతిపత్రం తీసుకోకపోవడం చాలా దురదృష్టకరమని, రైతులను అగౌరపరచడం కలెక్టర్‌కు తగదని అన్నారు. మాస్టర్ ప్లాన్‌ను వెంటనే రద్దు చేయాలి లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు రాస్తారోకో చేస్తున్న నేపథ్యంలో వారిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు సమయంలో కొంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. షబ్బీర్‌అలీతో పాటు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి వాహనంలో ఎక్కించారు. దీంతో ఎక్కించిన వాహనాన్ని కదలకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుపడ్డారు.

కావాల్సింది మాస్టర్ ప్లాన్ కాదు.. వ్యవసాయ ప్లాన్

కామారెడ్డి మున్సిపాలిటీకి కావాల్సింది మాస్టర్ ప్లాన్ కాదు.. వ్యవసాయ ప్లాన్ అవసరమని కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కోదాడరెడ్డి అన్నారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మాస్టర్ ప్లాన్‌ను దురుద్దేశంతో తీసుకువచ్చినట్టు కనిపిస్తుందని, కామారెడ్డి మున్సిపాలిటీలో చక్కగా మూడు పంటలు పండే విధంగా మెట్ట భూములు ఉన్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం బాధ్యత రహితంగా వ్యవహరిస్తుందని, మాస్టర్ ప్లాన్ ముసాయిదా ముసుగులో రైతులను ఆగం చేస్తున్నారని విమర్శించారు. మాస్టర్ ప్లాన్‌పై కేటీఆర్ ఒక మాట, ఎమ్మెల్యే ఒక మాట మాట్లాడుతున్నారని వివరించారు. కామారెడ్డిలో చెరుకు, మొక్కజొన్న, వరి పంటలు పండుతున్నాయని తెలిపారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. 27 వందల కుటుంబానికి చెందిన రైతులు రోడ్డుపైకి వచ్చినా కలెక్టర్ పట్టించుకోకపోవడం దారుణమని, 8 గంటల పాటు రైతులు రోడ్లపై కూర్చున్నా అధికారులు స్పందించకపోవడం రైతులను అవమానించడమేనన్నారు. మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేసేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని, రైతులకు అండగా ఉండడానికే రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతినిస్తున్న షబ్బీర్‌అలీ తదితరులు

ఇందూర్ హైస్కూల్ అధినేత కొడాలి కిషోర్‌కు జాతీయ అవార్డు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో గల ఇందూర్ హైస్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్ శుక్రవారం హైదరాబాద్ నగరంలోని హైటెక్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన జాతీయ అవార్డును అందుకున్నారు. విద్యారంగంలో ఆయన చేస్తున్న కృషికి గుర్తించి 2023వ సంవత్సరానికి గాను బ్రెయిన్ ఫీడ్ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ నగరంలోని హైటెక్స్‌లో నిర్వహించిన 10వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ స్వర్ణ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ప్రతిష్టాత్మకమైన బ్రెయిన్ స్పీడ్ స్కూల్ ఎక్స్ లెన్స్ అవార్డు పొందడం తనపై మరింత బాధ్యత పెరిగిందని కొడాలి కిషోర్ అన్నారు. గత రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో తాము చేసిన సేవలకు గాను గుర్తింపుగా ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో విద్యార్థులకు తమ పాఠశాల ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు మురళీమోహన్, ప్రదీప్, నేషనల్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ చైర్మన్ మల్లికార్జున్, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్స్‌లర్, మహిపాల్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ తిరుపతి రావు, బ్రెయిన్ ఫీడ్ పత్రిక చీఫ్ ఎడిటర్ బ్రహ్మం పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న కిషోర్

జమలంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ ఎడపల్లి మండలం జమలం గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు గంగాధర్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. బోధన్ నిజామాబాద్ రైల్వే లైన్ మధ్యన ఉన్న ఎడపల్లి మండల కేంద్రంలో రైల్వే స్టేషన్‌లో గతంలో ప్రయాణికులకు టికెట్ ఇచ్చే సౌకర్యం ఉండేదని, చుట్టుపక్కల గ్రామాలు, చిరు వ్యాపారులు, విద్యావంతులు, ఉద్యోగులు, ఇతరత్రా కూలీ పనులు చేసుకునేవారు ఉదయం ఎడపల్లి నుంచి నిజామాబాద్ కు వెళుతుంటారని వారు తెలిపారు. ఎడపల్లి మండల కేంద్రంలో ఉన్న రైల్వే స్టేషన్‌ను ఎత్తివేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు డిమాండ్ చేశారు. ఏది ఏమైనప్పటికీ ఎడపల్లిలో రైల్వే స్టేషన్లో పునరుద్ధరించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టంచేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుమ్ముల గంగాధర్, బోధన్ డివిజన్ నాయకులు, రెంజల్ మండలాధ్యక్షులు ఎస్కే నసీర్, మల్లేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న నాయకులు

ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ

- ధ్వంసమైన నివాసపు ఇల్లు, ఆటో, బైక్, స్కూటీ
- రూ.12 లక్షల ఆస్తి నష్టం
- ప్రమాదం నుంచి బయటపడ్డ కుటుంబసభ్యులు

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలో గురువారం అర్ధరాత్రి ఓ లారీ నివాసం ఇంటిపైకి దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో నివాసపు ఇల్లు పూర్తిగా ధ్వంసమయింది. రూ.12 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. వివరాలిలా ఉన్నాయి.. కామారెడ్డి నుంచి ఎర్రపహాడ్ వైపునకు వస్తున్న లారీ అతివేగంగా వచ్చి కృష్ణాజివాడి గ్రామ ప్రారంభంలో ఉన్న మూలమలుపు వద్ద ఓ విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగిపోయింది. కరెంటు వైర్లు కింద పడ్డాయి. అనంతరం అక్కడే ఉన్న చెట్టుకు బలంగా ఢీకొట్టడంతో చెట్టు విరిగిపోయింది. డ్రైవర్ అజాగ్రత్త వల్ల లారీ దూసుకు వెళ్లి రోడ్డు పక్కనే ఉన్న మరిపల్లి రాజయ్య నివాస ఇంట్లోకి దూసుకువెళ్లింది. దీంతో ఇంటి ముందు నిలిపి ఉంచిన రూ.2.6 లక్షల విలు వైన ఆటో, రూ.60 వేల విలువైన బైకు, రూ.50 వేల విలువైన స్కూటీ ధ్వంసమయ్యాయి. అతివేగంగా లారీ ఇంట్లోకి దూసుకు వెళ్లడంతో ఇల్లు కూలిపోయింది. ధ్వంసమైన ఇంటి విలువ రూ.9లక్షల వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు.



ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ

బతికి బయటపడ్డ కుటుంబ సభ్యులు..

ప్రమాదం జరిగిన సమయంలో రాత్రి ఇంట్లో మరిపల్లి రాజయ్య కుటుంబ సభ్యులు ఏడుగురు నిద్రిస్తున్నారు. లారీ ఇంట్లోకి దూసుకు వచ్చిన ప్రదేశానికి అతి చేరువలోనే ఓ గదిలో నిద్రిస్తున్నారు. తృటిలో ఏడుగురు ప్రాణాపాయం నుంచి బయట పడ్డారు. లారీ మరికొంత భాగంలోకి ఇంట్లోకి దూసుకుపోతే ఏడుగురి ప్రాణాలు గాలిలో కలిసిపోయేవని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రపహాడ్ శివారులోని గుట్టపై నుంచి మట్టిని తీసుకుపోయే లారీయే ప్రమాదానికి కారణమైనట్టు స్థానికులు తెలిపారు. ఈ విషయమై అధికారులు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే..

డ్రైవర్ మద్యం తాగి లారీని అజాగ్రత్తగా నడపడం వల్లే భారీ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేయాలని కోరుతున్నారు.

కేసీఆర్‌తోనే బడుగుల అభివృద్ధి

- డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ని

కేసీఆర్‌తోనే బడుగుల అభివృద్ధి సాధ్యమని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాత వర్ని గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాలు భవనానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణానికి రూ.10లక్షల నిధులు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కృషితో మంజూరు చేసినట్టు తెలిపారు. దళిత బలహీన బడుగు వర్గాల ప్రజల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానములో ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేక శ్రీలక్ష్మి వీర్రాజు, జడ్పీటీసీ హరిదాసు, వైస్ ఎంపీపీ దండ్ల బాలరాజు, సర్పంచ్ పద్మా నాగభూషణం, జాకోరా సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వర్ని సొసైటీ చైర్మన్ నామాల సాయిబాబా, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపాల్, మండల అధ్యక్షులు గిరి, కోఆప్షన్ మెంబర్ కరీం, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్నిలో ఎన్‌డీసీసీ బ్యాంకు తనిఖీ..

మం డలంలోని ఎస్ఎన్ పురం గ్రామంలో గల ఎన్‌డీసీసీ బ్యాంకును ఉమ్మడి జిల్లాల డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. బ్యాంకులోని ఓటిఎస్ పాత బకాయిల రికవరీని రిజిస్టర్లను పరిశీలించారు. బ్యాంకు యజమాన్యంతో మాట్లాడుతూ.. సొసైటీ చైర్మన్‌ల సహకారంతో పాత బకాయిలను వసూలు చేయాలని ఆదేశించారు. బ్యాంకుల అభివృద్ధికి తోడ్పడే విధంగా రైతులకు కావలసిన రుణాలను అందించాలని తెలియజేశారు. ఆయనతో పాటు చైర్మన్లు కృష్ణారెడ్డి, కనకారెడ్డి, నామాల సాయిబాబా, జెడ్పీటీసీ హరిదాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపాల్, చందూరు గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్యారం అశోక్, శ్రీనగర్ సర్పంచ్ రాజు, కోఆప్షన్ నెంబర్ కరీం తదితరులున్నారు.



భూమిపూజ చేస్తున్న భాస్కర్‌రెడ్డి

కరెంట్ సక్రమంగా సరఫరా చేయడం లేదు



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని అంజనీ ఫిడర్ నుంచి సరఫరా అయ్యే త్రీఫేజ్ కరెంట్ సక్రమంగా సరఫరా కావడం లేదని రైతులు మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ కేంద్రంలో సబ్ ఇంజనీర్ సాయినాథ్‌గౌడ్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం వరి నాట్లు వేస్తున్నందున త్రీఫెజ్ విద్యుత్ సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ఆదేశాలు ఉంటే ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు గామ మాధారావు, పల్లెసాయిరెడ్డి, ప్రహలాద్, క్షైత్రం, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

9న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

నవతెలంగాణ-పిట్లం

యూత్ డే సందర్భంగా మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 9న క్రీడా పోటీలను నిర్వహించనున్నట్టు ఇంచార్జీ ఎస్ఐ లింబాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాలీబాల్, క్రికెట్ పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తిగల క్రీడాకారులు శని, ఆది వారాలలోపు తమ పేర్లను పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు ఎల్లారెడ్డి ఆర్డీఓకు శుక్రవారం వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని, ఆన్‌లైన్ వర్క్ రద్దు చేయాలని, నాలుగు సంవత్సరాల నుంచి కూరగాయల బిల్లులు రావటం లేదని అన్నారు. అదేవిధంగా జీఓ నెంబర్ 14ను రద్దు చేయాలని వేరే డిపార్ట్మెంట్ పనులు చేయించుకోవద్దని, టీఏడీఏ 6 సంవత్సరాల నుంచి రావటం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, వెంకటలక్ష్మి, పద్మ, ఉమ, రాణి ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ సాయి బాబా గుడి వద్ద గుడి ముందు కల్వర్టు నిర్మాణానికి. సర్పంచ్ ఇందూర్ సాయన్న శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుమారు 3లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి కృషితో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నట్టు తెలిపారు.. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, రుక్మాజీ, సాయిబాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు .

ఉత్తమ పాఠశాల అవార్డును అందుకున్న ఎల్ఎఫ్ఎస్



నవతెలంగాణ-భీంగల్

ఆంగ్ల దినపత్రిక బెయిల్ ఫ్రీ మ్యాగజైన్ ఆధ్వర్యంలో 29 రాష్ట్రాల్లో చేపట్టిన సర్వేలో లిటిల్ ఫ్లవర్ ఉత్తమ పాఠశాలగా ఎంపికవ్వడంతో గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో గల నోనాటెల్‌లో కరస్పాండెంట్ షఫీకి అవార్డును అందజేశారు. బెయిల్ ఫ్రీ మ్యాగజైన్ 10 వ జాతీయ సదస్సులో ప్రముఖ సినీ నటులు మరళీ మోహన్, ప్రదీప్ చేతుల మీదుగా ఈ అవార్డుతో పాటు ప్రశంసపత్రాన్ని అందుకున్నట్టు షఫీ తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు రావడంతో పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు అబినందించారు.

స్కీంవర్కర్ల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి



డిచ్‌పల్లిలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

- తహసీల్దార్ కార్యాలయాల ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు
- నిరసన తెలిపిన అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ-విలేకరుల బృందం

అంగన్వాడీ, ఆశలు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు, ఉపాధిహామీ సిబ్బంది,ఐకెపి వివోఏ లు, తదితర స్కీం వర్కర్ల హక్కులను పరిరక్షించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు శుక్రవారం ఆయా మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు.



ఆర్మూర్‌లో..

అనంతరం తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

డిచ్‌పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీనివాస్ రావుకు సమస్యలతో కుడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడి, ఆశాలు, మధ్యాహ్న భోజనం తదితర 72 స్కీముల్లో కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లు 40 ఏళ్ళుగా పనిచేస్తూ అనేక ప్రభుత్వ స్కీములను పేదలకు అందిస్తున్నారన్నారు. వీరికి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని నిర్ణయించి ఎనిమిది సంవత్సరాలైనా కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఆర్మూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి వెంకటేష్ ,అంగన్వాడి యూనియన్ సెక్టార్ లీడర్ జగదాంబ ఆధ్వర్యంలో తహసీల్దార్ వేణు గోపాల్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. స్కీము వర్కర్లందరికీ నెలకు పదివేల పెన్షన్ ఇవ్వాలని, ఈఎస్ఐ, గ్రాడ్యుటి మొదలైన అన్ని సామాజిక భద్రత చర్యలను అమలు చేయాలని, రాష్ట్రాల్లో స్కీం వర్కర్లకు ఒకే విధమైన సర్వీస్ రూల్స్ ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ఉన్న పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. సిరికొండలో అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ మండల అధ్యక్షులు భాగ్య ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ గఫ్పార్ మియాకు వినతిపత్రం అందజేశారు. ముప్కాల్‌లో తహశీల్దార్ విక్రమ్‌కు అంగన్ వాడి ఉపాధ్యాయులు వినతి పత్రాన్ని అందజేశారు. స్కీంల ప్రయివేటీ కరణ ఆపాలని, బడ్జెట్‌ను పెంచాలని భీంగల్‌లో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ యూనియన్ నాయకులు, ఆశా వర్కర్లు తహసీల్దార్ శ్రీధర్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నవీపేట్‌లో అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన నాయకులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ వీర్ సింగ్ కు వినతిపత్రం అందజేశారు. ధర్పల్లిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌బాబు ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆఫీస్ వద్ద అంగన్వాడి టీచర్లు ధర్నా నిర్వహించారు. వర్కర్లందరిని పర్మినెంట్ చేసి,కనీస వేతనంగా 26 వేలు చెల్లించాలన్నారు.4 లేబర్ కోడ్ లను ఉపసంహరించు కోవాలని ఏర్గట్ల మండల అంగన్వాడీ టీచర్లు తహసీల్దార్ జనార్దన్‌కు వినతిపత్రం అందించారు. రాష్ట్రప్రభుత్వం పరిధిలో ఉన్న పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.



ఏర్గట్లలో వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



ధర్పల్లిలో..



భీంగల్‌లో..



.ముప్కాల్‌లో..



సిరికొండలో..

కాలానికి అనుగుణంగా నడుచుకోవాలి

నవతెలంగాణ-ముప్కాల్

మారుతున్న కాలానికి అనుగుణంగా బాలికలు నడుచుకోవాలని ఎఎస్ఐ సురేష్ అన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం జీసీఈసీ (గర్ల్స్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్) ఆధ్వర్యంలో విద్యార్థులకు మారుతున్న సమాజంలో ఎలా ఉండాలనే అనే అంశాలపై కార్యక్రమం చేపట్టినట్టు ప్రిన్సిపాల్ జి.వినోద తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్సై సురేష్ హాజరై మాట్లాడారు. తల్లిదండ్రుల సేవలను మరవొద్దని, బంధువులపై ప్రేమాభిమానాలు చూపాలని, స్నేహితులతో కలిసి మెలిసి వుండాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి.వినోద, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, మహిళా కానిస్టేబుల్ నిర్మల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..

సర్పంచ్, ఉప సర్పంచుల మధ్య ఘర్షణ

నవతెలంగాణ-ముప్కాల్



దాడిచేసుకున్న సర్పంచ్, ఉపసర్పంచ్

మండలంలోని రెంజర్ల గ్రామంలో శుక్రవారం సర్పంచ్ ఆకుల రాజేశ్వర్, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డిల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. గ్రామంలో సీసీ కెమెరాల విషయంలో ఇరువురి మధ్య కొద్దిపాటి ఘర్షణ ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. ఘర్షణలో ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి చొక్క పూర్తిగా చినిగిపోయింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘర్షణ పడుతున్న ఇరువురిని పోలీసులు ఆపడంతో గొడవ సద్దుమణిగింది. అనంతరం ఒకరిపై ఒకరు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారు. జరిగిన సంఘటనపై పోలీసులు ఆరాతీస్తున్నారు. ఇరువురి మధ్య జరిగిన గొడవను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పరిష్కరించుకుంటామని గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తెలిపారు..

జాయింట్ డైరెక్టర్ జయన్న సేవలు మరువలేనివి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉపాధి మరియు శిక్షణ శాఖలో జాయింట్ డైరెక్టర్గా పనిచేసి ఇటీవల మరణించిన గోగుల జయన్న సేవలు మరువలేనివని, ఐటీఐల అభివృద్ధి కోసం, సిబ్బంది సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని శుక్రవారం ప్రభుత్వ బాలికల ఐటిఐ లో ఏర్పాటుచేసిన జయన్న సంతాప సభలో పలువురు కొనియాడారు. అంచలంచలుగా ఎదిగి అందరి మన్నలను పొందారని రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. మచందర్ కొనియాడారు. ఐటిఐలలో మౌలిక సదుపాయాల కల్పనలో అగ్రభాగాన నిలిచారని రిటైర్డ్ ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రావు అన్నారు. బాలికల ఐటిఐ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో మాజీ ప్రిన్సిపాల్ స్వామి దాస్, ప్రిన్సిపాల్ యాదగిరి, ఉపాధి శిక్షణా శాఖలోని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



ఎరువుల దుకాణం తనిఖీ చేస్తున్న అధికారి

నవతెలంగాణ-నంది పేట్

పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయాధికారులు తనిఖీ చేశారు. మండల కేంద్రంలో పలు ఎరువుల దుకాణాల్లో షాప్ యజమానులు అధిక ధరలకు ఎరువుల బస్తాలను విక్రయిస్తున్నారని రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వ్యవసాయాధికారులు మండల కేంద్రంలో తనిఖీలు చేపట్టారు. అధిక ధరలకు ఎరువులు అమ్ముతున్నారని, డిఏపీ బస్తా ధర 1350 ఉండగా పలు దుకాణాల్లో 1420 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విక్రయాల్లో తేడాలు వచ్చినట్లు గుర్తించామని శివ ఫర్టిలైజర్, అగ్రోస్ ఫర్టిలైజర్ దుకాణాలకు నోటీసులు ఇచ్చినట్లు ఏడీఏ విజయలక్ష్మి తెలిపారు. ప్రతి దుకాణ దారుడు బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టార్, రికార్డుల పరిశీలన చేశామన్నారు. రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని, స్టాక్ నిలువ పట్టిక దుకాణం లో రైతులకు కనిపించే విదంగా ప్రదర్శించాలని ఆదేశించారు. లేదంటే నిబంధనలు పాటించని దుకాణ యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమ్మకాల్లో తేడాలు వచ్చాయని అనంతరం తదుపరి చర్యలకు ఉన్నతాధికారులు నివేదిక అందజేస్తామని ఆమె తెలిపారు. మండల వ్యవసాయ అధికారిణి జ్యోస్న భవాని, ఏఈ వోలు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని మన్నరాక్ చర్చి వద్ద ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంపీపీ కుంచాల విమల రాజు శుక్రవారం భూమి పూజ చేశారు. ధర్పల్లి జెడ్పిటిసి జగన్ సహకారంతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసినట్టు మండల కోఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో --వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్, ఎంపీటీసీ రూపాల గంగారెడ్డి, బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నట్ట భోజన్న, మన్నరాక్ చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి సామాజిక తనిఖీలు

నవతెలంగాణ-ముప్కాల్

ఉపాధిహామీ చట్టంలో భాగంగా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీలు శనివారం ప్రారంభమై ఈ నెల 10న ముగుస్తాయని బాల్కొండ మండల అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటిరోజు బోదెపల్లి, చిట్టాపూర్, జలాల్ పూర్, నాగపూర్, 9న బాల్కొండ, 10న శ్రీరాంపూర్, వన్నెల్ 'బి', కిసాన్ నగర్, బస్సాపూర్, ఇత్వార్‌పేట్ గ్రామాల్లో సామాజిక తనిఖీలు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11న బాల్కొండ ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల సభ ఉంటుందని పేర్కొన్నారు.

చక్రధర్‌నగర్ తండాలో బూత్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు మీసాల మధుకర్ రావు ఆధ్వర్యంలోచక్రధర్ నగర్ తండాలో బూత్ కమిటీలను వేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, ఉపసర్పంచ్ రాథోడ్ తుకారం, విలేజ్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అమ్మునాయక్, వీర్ కుమార్, ధనరాజ్ పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి అండ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపిపీ, తదితరులు

నవతెలంగాణ-మెండోర

పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి పథకం అండగా నిలుస్తుందని డిసిసిబి డైరెక్టర్ నాగంపేట్.శేఖర్ రెడ్డి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు అధికారుల సమక్షంలో ఎంపిపి బురుకల.సుకన్య కమలాకర్, డీసీసీబీ డైరెక్టర్ నాగంపేట్.శేఖర్ రెడ్డి, తహసిల్దార్ సతీష్ రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డల పెండ్లిండ్లకు కట్నంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ రెడ్డి , జడ్పిటిసి తలారి.గంగాధర్, ఆర్ఐ సాయ గౌడ్, సర్పంచ్‌లు , ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో యూరియా కొరత లేదు

- రైతన్నలు ఆందోళన చెందొద్దు
- జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని, రైతులు అనవసరంగా ఆందోళన చేందోద్దని పడవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తిరుమల ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి సహకార సొసైటీని మండల వ్యవసాయ అధికారి ప్రవిన్ కుమార్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించి పరిశిలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. యాసంగికి సరిపడా 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఉందని తెలిపారు. ఎకరాకు మూడు బస్తాల యూరియా సరిపోతుందన్నారు. అంతకుమించి వాడితే భూసారం దెబ్బతినడమే కాకుండా దిగుబడులు తగ్గుతాయన్నారు. ప్రభుత్వం ధ్రువీకరించిన నానో యూరియా వాడాలని తెలిపారు. ఆయన వెంట సొసైటీ సిఈఓ తేజగౌడ్, సిబ్బంది ఉన్నారు.

10న వాహనాల వేలం

నవతెలంగాణ-సిరికొండ

ప్రొహిబిషన్, ఆబ్కారీ శాఖ వారు ఈ నెల 10న భీంగల్ కార్యాలయంలో 5 వాహనాలను వేలం వేస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గొనవచ్చని సీఐ వేణుధవరావ్ తెలిపారు.రెండు బజాజ్ డిస్కవరీ, రెండు హొండాలు, ఒక్క సుజికి ఉన్నాయని వాటిని తనిఖీ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

9న రవాణా రంగ సంఘర్ష యాత్రను జయప్రదం చేయండి

- రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్ పిలుపు



మాట్లాడుతున్న మల్యాల గోవర్ధన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

9న రవాణా రంగ సంఘర్ష యాత్రను ఉంటుందని, దీన్నిజయప్రదం చేయాని ఏఐఆర్‌టీడబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్ పిలుపునిచ్చారు. తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడలోగల సీఐటీయూ కార్యాలయంలో నగర కో కన్వీనర్ కటారి రాములు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న విధానాల వలన రవాణా రంగ కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మనిషి పుట్టుక నుండి అంతిమ కార్యక్రమాలు నిర్వహించేంతవరకు, అదేవిధంగా దేశ ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లు పాత్ర చాలా కీలకమైనది, అయినప్పటికీ లక్షల సంఖ్యలో ఉన్న డ్రైవర్లను విస్మరిస్తూ వారి సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోగా మోటారు రవాణా చట్టం 2019 లాంటి చట్టాలు తీసుకువచ్చి డ్రైవర్లను ఉరి తాళ్ళకు వేలాడదీసే చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని విమర్శించారు, రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలని, ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలని, డ్రైవర్లకు కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని, రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర ఈనెల 9న నిజామాబాద్ జిల్లాకు రానున్నదని ఈ యాత్రకి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వీరయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఆర్టీసీ యూనియన్ నాయకులు వీఎస్ రావు నాయకత్వం వహిస్తున్నారని అన్నారు, ఈ యాత్రకు జిల్లాలోని రవాణా రంగ కార్మికులు ఘన స్వాగతం పలకాలని అన్నారు. అదేవిధంగా 10న బోధన్‌లో సభ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రవాణా రంగ కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ కో కన్వీనర్ ద్యారంగుల కృష్ణ, ఆర్టీసీ హెయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రయివేటు స్కూల్ బస్సు డ్రైవర్ యూనియన్ నాయకులు గంగాధర్, మహేందర్, శేఖర్, ఇందూరు ఆటోస్టాండ్ అధ్యక్షులు సమ్మయ్య విష్ణు, ఓడ్డెటమ్మ ఆటోస్టాండ్ నాయకులు సాయికుమార్, దత్త్రాతి, కాకతీయ ఆటో స్టాండ్ నాయకులు ముజీబ్, ఇమ్రాన్ ఖాన్ పాల్గొన్నారు.

కామారెడ్డి మాస్టర్ ప్లాన్ మార్చండి: సీపీఐ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కామారెడ్డి మాస్టర్ ప్లాన్ మార్చాలని రైతులు చేస్తున్న పోరాటానికి సిపిఐ జిల్లా కౌన్సిల్ మద్దతు తెలిపుతుందని జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పి.సుధాకర్ మాట్లాడుతూ కామారెడ్డి మాస్టర్ ప్లాన్ వల్ల తమ భూములు కోల్పోతామనే మనస్థాపంతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన కుటుంబానికి 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాస్టర్ ప్లాన్‌లో స్పష్టత లేకపోవడం వల్ల, బాధిత రైతులు రోడ్ల మీదకు వచ్చి ఉద్యమిస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం బాధిత రైతులతో సమావేశం నిర్వహించి వారి అనుమానాలను నివృత్తి చేసి అందరికీ ఆమోదయోగ్యమయ్యే విధంగా మాస్టర్ ప్లాన్ మార్చాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు వై.ఓమయ్య, నాయకులు హనుమాన్లు, అరుణ్ పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులను అధికారులు గౌరవించాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బదావత్ రమేష్‌నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మాట్లాడుతున్న ఎంపీపీ

అధికారులు, ప్రజా ప్రతినిధులను గౌరవించాలని, ఏదైనా సమస్యల వచ్చినప్పుడు ఆ గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు కార్యాలయలకు ఫోన్ ద్వారా మాట్లాడితే గౌరవించే విధంగా చూడాలని ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం ఇందల్ వాయి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వ పనులకు ఇసుక, నర్సరీకి ఎర్రమట్టి తరలించడానికి ఇబ్బందులు పడుతున్నారని, దానికి సహకరించాలని సూచించారు. ఫారెస్ట్, రెవెన్యూ మధ్య జాయింట్ సర్వే నిర్వహించిన వివరాలు వెల్లడించక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఉన్న భూమి కంటే పట్టాలు ఎక్కువ ఉన్నాయని అన్నారు. పొజిషన్‌లో ఉండి పంటలు సాగు చేస్తున్నారని, గతంలో సర్వే నిర్వహించారని పలువురు ఎంపీటీసీలు సభదృష్టికి తెచ్చారు. 70,80ఏళ్ల నుండి సాగు చేస్తున్న ఇప్పటికీ పట్టా పాసు బుక్కులు రాలేదని, దీనికి వెంటనే పరిష్కారం చూపాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అస్తవ్యస్తంగా మారిందని, ఔషద నియంత్రణ అధికారులు మెడికల్స్‌ను తనిఖీలు చేయక పోవడంతో అర్ఎంపి, పిఎంపి వైద్యులు ఇష్టాను సారంగా హెవీ డోస్ మందులు ఇస్తున్నారని తెలిపారు. భగీరథ ఏఈ దీప్‌చంద్, ల్యాబ్ టెక్నీషియన్ ద్వారా మినిరల్ వాటర్, భగీరథ నీటిని సభలో టెస్ట్ చూయించారు. ప్రజలు మిషన్ భగీరథ నీటిని వాడాలని తెలిపారు. అంతకుముందు ఆయా శాఖల పనులు వివరాలను వెల్లడించారు. సభలో మాజీ జడ్పీటీసీ సుమన రవిరెడ్డి, వైస్ ఎంపిపి బుసాని అంజయ్య, తహసిల్దార్ టివి రోజ,ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారిణి హిమ చందన, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, లలిత గంగాదాస్, మోహన్ నాయక్, ఎంపీటీసీలు చింతల దాస్, సుధాకర్, బాబు రావు,సవిత సుదిర్, కచ్చా కాయల అశ్విని శ్రీనివాస్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

నవతెలంగాణ-దోమకొండ

నాటిన మొక్కలను సంరక్షించాలని పలువురు అన్నారు. శుక్రవారం మండలంలోని అంచనూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర వాటరింగ్ డే సందర్భంగా సర్పంచ్ బురని సమత స్వామిగౌడ్, ఎంపీడీఓ చెన్నరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలకు నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం లో భాగంగా గ్రామంలో నాటిన మొక్కలు సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మొక్కలతోనే మానవ మనుగడ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి తీగల తిరుమల్‌గౌడ్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ దోర్నాల లక్ష్మీ, లక్ష్మణ్, ఉప సర్పంచ్ జనగామ నరేష్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పందిరి సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పులి రాజశేఖర్, కారోబార్ జొన్నాల బాలరాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

టీయూ ఖోఖో బాలుర జట్టు ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ ఖో- ఖో (పురుషుల) జట్టును వర్సిటీ క్రీడా మైదానంలో శుక్రవారం (సెలెక్షన్స్) ఎంపికను నిర్వహించామని యూనివర్సిటీ స్పోర్ట్స్, గేమ్స్ డైరెక్టర్ డాక్టర్. టి సంపత్ తెలిపారు. ఈ సెలెక్షన్స్ నిమిత్తం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల నుండి ఖో-ఖో క్రీడాకారులు దాదాపు 50 మంది పాల్గొన్నారని తెలపారు. నైపుణ్యం కలిగిన క్రీడాకారుల వర్సిటీ టీం ఎంపిక చేశామని అన్నారు. ఎంపికైన యూనివర్సిటీ ఖో-ఖో(మెన్) టీం, ఈనెల 9నుండి 12 వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖో-ఖో (మెన్) టోర్నమెంట్ ఆంధ్రప్రదేశ్‌లోని జెఎన్‌టియూ కాకినాడ లో జరుగనుందని ఆయన తెలిపారు. ఈ ఎంపికలో వర్సిటీ క్రీడా విభాగం సహాయ ఆచార్యులు (సి) డాక్టర్. బి. ఆర్. నేత, డి. అని ల్ కుమార్. టీటీడబ్ల్యూ, ఆర్‌డీసీ (మెన్) కామరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టరేట్ ఎదుట రాత్రి బసచేసి ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్

సంక్షేమ హాస్టళ్లను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రాత్రి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు రాత్రి బస చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను 3500 పెంచాలని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అదే భవనాలు శిధిలావస్థలోని హాస్టళ్లను పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ లో దుప్పట్లు, పరుపులు, దోమ తెరలు, ట్రంక్ పెట్టలు, పాకెట్ మనీ సైతం ప్రభుత్వం అందించాలని అన్నారు. గురుకులాలు, కేజీబీవీలు సమస్యలకు నిలయంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు విశాల్, మహేష్, తెలంగాణ యూనివర్సిటీ కార్యదర్శి శ్రీశైలం, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాద్, జిల్లా నాయకులు జవహర్, అరవింద్, సందీప్, రాజు, గోపాల్, తదితరు నాయకులు పాల్గొన్నారు.



రాత్రి సమయంలో ధర్నా చేస్తున్న నాయకులు

19వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

నవతెలంగాణ-బోధన్

బోధన్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారం నాటికి 19వ రోజుకు చేరాయి. ఈ రిలే నిరాహారదీక్షలలో బోధన్ విద్యార్థి జేఏసీ నాయకులు శివకుమార్, నాయవాదులు దత్తాత్రి రావ్ కులకర్ణి, పాల్దే శంకర్ పాల్గొన్నారు. న్యాయవాదులు అర్జున్ ర్యాండర్, శంకర్ పూల మాలలు వేసి ప్రారంభించారు. దీక్షలకు మద్దతుగా సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ బోధన్ జిల్లా సాధనకై న్యాయ వాదులు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రతి పల్లె పల్లెకు బోధన్ జిల్లా నినాదం చేరిందని, బోధన్ పల్లె ప్రజలు బోధన్ జిల్లా ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారని అన్నారు. బోధన్ జిల్లాగా ఏర్పడితే ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయవాదులు సీహెచ్.వి.హనుమంత రావు, గంగారెడ్డి, ఈశ్వర్, చంద్రకాంత్, మురహరి, టీ.శంకర్, భానోత్ రమేష్, ధర్మయ్య, ప్రకాష్, అడ్లూరి శ్రీనివాస్, అజయ్, శేఖర్, గిరిధర్ రాజ్, కోటేశ్వర్‌రావు, న్యాయవాదుల గుమస్తలు వై.గంగాధర్, జమ్మర్‌ఖాన్, హన్మండ్లూ, ఖైసర్, బోధన్ రైల్వే విద్యార్థి జేఏసీ నాయకులు రాంచందర్, నాగరాజ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ

నవతెలంగాణ-బోధన్

బోధన్ కోర్టులో శుక్రవారం న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్వర్యంలో తమ విధులను బహిష్కరించారు. న్యాయవాదులు అత్యవసర సమావేశం నిర్వహించి తమ కోర్టు విధులు బహిష్కరిస్తూ తీర్మానం చేసినట్లు ప్రతినిధులు తెలిపారు. నిజామాబాద్‌లో న్యాయవాది గణపతి, కోర్టు సిబ్బంది న్యాయస్థానం ఆదేశంతో కోర్టు ఆర్డర్‌ను అమలు చేయడం కోసం కలెక్టరేట్‌కి వెళ్ళిన న్యాయవాది గణపతి, కోర్టు బేయిలీఫ్, సహాయకుడిపై కేసు నమోదు చేసినందుకు నిరసనగా బోధన్ న్యాయవాదులు బార్ అసోసియేషన్ కోశాధికారి టి.శంకర్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించారు. న్యాయవాది కోర్టు సిబ్బంది విధులను ఆటంకం పరచడమే కాక పోలీసులకు ఫిర్యాదు చేయడం దరిమిలా పోలీసులు కేసు నమోదు చేయడం చట్ట వ్యతిరేకమని పలువురు న్యాయవాదులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

హత్య కేసు నిందితుడిపై రౌడీ షీట్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

హత్య కేసులో రిమాండ్ పంపిన వ్యక్తిపై రౌడీ షీట్ ఓపెన్ చేసినట్టు ఎల్లారెడ్డి పట్టణ ఎస్ఐ గణేష్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పీఎస్ పరిధిలో గల గంగుల శ్రీనివాస్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినందున రౌడీషీట్ ఓపెన్ చేసి నిరంతర నిఘా పెట్టనున్నట్లు తెలిపారు.

హరితహారం మొక్కలను సంరక్షించాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని ఎల్లారెడ్డి ఎంపీడీఓ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాజీపూర్‌లోని మొక్కలను ఎంపీడీఓ పరిశీలించారు. నాటిన మొక్కలకు ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీరు పట్టాలని, అదేవిధంగా క్రీడా ప్రాంగణాల పనులను త్వరగా పూర్తి చేయాలని గ్రామంలో మంచి నీటి వసతులపై సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా గ్రామ వీధులు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అల్మాజీపూర్ గ్రామంలో ఎంపీఓ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయున్ని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- యూఎస్‌పీసీ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కోటగిరి ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న మల్లికార్జున్ అనే ఉపాధ్యాయుని విధులను అడ్డుకొని ఉపాధ్యాయుల, విద్యార్థుల ముందే అవమాన పరచడమే కాక దేవాలయానికి తీసుకెళ్లి అవమానాలకు గురిచేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిజామాబాద్ జిల్లా శాఖ పోలీసులకు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించి ఉన్నతాధికారులకు విచారణ నివేదికను పంపి నిందితులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ భాగస్వామ్య సంఘాలు యూటీఎఫ్ సత్యానంద్, టీపీటీఎఫ్ సల్ల సత్యనారాయణ, డీటీఎఫ్ బాలయ్య, ఎస్సీ, ఎస్టీ యూఎస్ సుధాం, టీఈపీఈటీఏ గోపి తదితరులు ఉన్నారు.

రైలు ఢీకొని వివాహిత మృతి

నవతెలంగాణ-ఎడపల్లి

రైలు ఢీకొని వివాహిత మృతిచెందింది. ఈ ఘటన ఎడపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. కలలింగమ్మ (28) అనే వివాహిత తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం వరి నాట్లు వేసేందుకు వెళ్లింది. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఇంటి వైపుకు వస్తుండగా రైల్వే పట్టాలు దాటాల్సి ఉంది. ఈ క్రమంలో రైలు బోధన్ నుంచి నిజామాబాద్ వైపు వెళుతుండగా ప్రమాదవశత్తు కళ లింగమ్మను రైలు బలంగా ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. కాగా కలలింగమ్మ మానసిక స్థితి సరిగా లేదు. రైల్వే పోలీస్‌లు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బొలేరో ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పిట్లం

బైకుపై వెళ్తున్న వ్యక్తికి ఎదురుగా వస్తున్న బొలేరో వాహనం ఢీకొట్టడంతో తలకు బలంగా గాయాలయ్యాయి. ఈ ఘటన చిన్నకొడప్‌గల్ 161వ జాతీయ రహదారికి సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల కేంద్రానికి చెందిన మల్లేష్ (36) శుక్రవారం మధ్యాహ్న పిట్లం మండలం చిన్నకొడప్‌గల్ వైపు బైకుపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బేలెరో వాహనం బలంగా ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్‌కు తరలించారు. కాగా ఆయన పరిస్థితి విషమంగా ఉంది.

వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరఫీ పరీక్షలు

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని భవిత సెంటర్లో విద్యనభ్యసిస్తున్న 8 మంది వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ విశాలాక్షి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిజియోథెరఫీ పరీక్షలతో వైకల్యం గల అవయవాలలో పట్టుత్వము వల్ల కొన్ని ఇతరాత్ర పనులు నిర్వహించుకొనుటకు సులభతరంగా ఉంటాయని అన్నారు. తల్లిదండ్రులు ఇంటి వద్ద చిన్న చిన్న ఆసనాలను వికలాంగ విద్యార్థులతో నిర్వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమల్ కిషోర్, గంగాధర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో బంద్ సంపూర్ణం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఎల్లారెడ్డి బంద్‌కు పిలుపునివ్వగా శుక్రవారం దుకాణ దారులు బంద్ పాటించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా అందత్వ నివారణ సంస్థ, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్టు కంటి వైద్యుడు హరికిషన్ రావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 82 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించగా 15 మంది దృష్టిలోపంతో బాధపడుతున్న వృద్ధులకు కంటి అద్దాలకు గాను రేఫర్ చేశామని, 40 మందికి కంటి సమస్యలను గుర్తించి నివారణ నిమిత్తం మందులు పంపిణీ చేసి, పలు సూచనలు అందజేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సిద్ధి రామగౌడ్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

తప్పటడుగులు వేయొద్దు

- కౌమారదశపై అవగాహన

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాలికలు కౌమార దశ నుంచి యవ్వనంలోకి అడుగుపెడుతున్న తరుణంలో తొందరపడి తప్పటడుగులు వేసి జీవితాలను పాడు చేసుకోవద్దని గ్రామీణ సంస్థ అధికారి రమేష్ తెలిపారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని హైస్కూల్‌లో బాలికలకు కౌమార దశపై అవగాహన కల్పించారు. వరల్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బీర్కూర్ హైస్కూల్‌లో చదువుతున్న కిశోర, బాలబాలికలకు 8,9,10 తరగతులకు చెందిన బాలురకు, బాలికలకు విడివిడిగా కౌమార దశ శిక్షణలో భాగంగా అవగాహన కల్పించారు. కౌమార దశలో జరిగే మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత, ఎయిడ్స్, లైంగిక వ్యాధులు, బాలబాలికల చట్టాల గురించి శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో సంస్థ మానిటరింగ్ కో ఆర్డినేటర్ రమేష్ ప్రశాంతి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'సమస్యలను పరిష్కరించాలి'



జిల్లా కమిటీ నాయకులను సన్మానం

నవతెలంగాణ-భీంగల్

రాష్ట్ర ప్రభుత్వం మేదరుల సమస్యలను పరిష్కరించాలని మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం భీంగల్ మండల కేంద్రంలో మేదరి సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నాయకులు ఓట్లు వేయించుకొని చేతులెత్తేస్తున్నారని, కానీ మా సమస్యలు పరిష్కరించడం లేదని వాపోయారు. అనంతరం ఇటీవలే నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని పలువురు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సూరినీడ పోశాద్రి, ప్రచార కార్యదర్శి దర్శనం గంగాధర్, కోశాధికారి జోరీగ బాలయ్య, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదప్రజల గొంతుక.. నవతెలంగాణ

నవతెలంగాణ-వర్ని

పేదప్రజల గొంతుక.. నవతెలంగాణ దినపత్రిక అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు, బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి పోచారం సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నవతెలంగాణ-2023 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పత్రిక ప్రజల సమస్యలు ప్రజాప్రతినిధుల, అధికారుల దృష్టికి తేవడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు నడుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రభుత్వ దృష్టికి తేవటమే పత్రికల లక్ష్యంగా ఉండటంతో నేడు దేశ వ్యాప్తంగా అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా చేస్తున్న పత్రిక నవతెలంగాణ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు హైమద్, ఏఎంసీ డైరెక్టర్ గఫర్, ఉప సర్పంచ్ కంది కృష్ణ, గ్రామ అధ్యక్షులు నాగేశ్వర్, జాకోరా టీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి విష్ణువర్ధన్‌గౌడ్, మేక బుజ్జన్న పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సురేందర్‌రెడ్డి

రైతులకు క్షమాపణ చెప్పకుంటే ఇల్లు ముట్టడిస్తాం

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే జాజాల సురేందర్, కామారెడ్డి మాస్టర్ ప్లాన్ రైతులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని, రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేదంటే అదే రైతులతో కలిసి ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ..

ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు నిన్ను గెలిపించడం ప్రజలది తప్పు అని ప్రశ్నించారు. 'అధికార పార్టీకి అమ్ముడుపోయిన నువ్వు, టీఆర్ఎస్ ప్రభుత్వంలో కిరాయి ఎమ్మెల్యే అయిన నువ్వు, స్వచ్ఛందంగా భూములు కోల్పోతున్న రైతులందరూ ఏకమై గత నెల రోజుల నుంచి, భూమికోసం శాంతియుతంగా ఉద్యమిస్తే, స్వచ్ఛమైన రైతన్నలను పట్టుకొని పేడ్ వర్కర్స్ అని మాట్లాడావు. నీకు దమ్ము ధైర్యం ఉంటే కామారెడ్డిలోని ఇంద్రచౌక్‌కు వద్దకు వస్తావా' అని ప్రశ్నించారు. అమ్ముడుపోయిన ఎమ్మెల్యే అధికంగా మాట్లాడవద్దని, దమ్ము ధైర్యం ఉంటే చర్చకు రా అని సవాల్ చేశారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



విద్యార్థులతో మాట్లాడుతున్న సర్పంచ్, ఉపసర్పంచ్

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మద్నూర్ సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ విట్టల్ శుక్రవారం మధ్యాహ్నం పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం కస్తూర్బా పాఠశాల విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ.. పిల్లల సాధకబాధకాల గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థినీలను కోరారు. కస్తూర్బా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తూ మెనూ ప్రకారం భోజనాలు పిల్లలకు అందే విధంగా చూడాలని పాఠశాల ప్రిన్సిపాల్‌ను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో రైతు ఉద్యమాన్ని ఆపలేరు

- డీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల భాగయ్య

నవతెలంగాణ-రామారెడ్డి

అక్రమ అరెస్టులతో మాస్టర్ ప్లాన్ వ్యతిరేకిస్తున్న రైతుల ఉద్యమాన్ని ఆపలేరని డీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల భాగయ్య అన్నారు. శుక్రవారం కామారెడ్డిలో రైతుల ఐక్య చరణ కమిటీ తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేస్తున్న రైతులను, రైతులకు మద్దతు ఇస్తున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులను రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికార పార్టీ ఎన్ని ఆటంకాలు తలపెట్టిన, రైతుల పక్షాన నిలబడి కొట్లాడుతామని, రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని విడిచేది లేదని అన్నారు. అరెస్టయిన వారిలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్, మాచారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్ నాయక్, భిక్కనూర్ కాంగ్రెస్ అధ్యక్షులు టి.భూమిరెడ్డి, గాంధారి ఎంపీటీసీ బాలరాజ్, రైతులు వడ్లూరు రాజు, సురేష్ తదితరులు ఉన్నారు.



అరెస్టయిన పలువురు

ముస్తాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-లింగంపేట్

బాలాజీ హాస్పిటల్ లింగంపేట్ ఆధ్వర్యంలో ముస్తాపుర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించినట్టు డాక్టర్ చంద్రమోహన్ తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారుగా ఈ క్యాంపునకు ముస్తాపుర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. అన్ని రకాల రోగాలకు సమస్యలకు డాక్టర్ చంద్రమోహన్ (జనరల్ అండ్ లాప్రోస్కోప్ సర్జరీ) జనరల్ ఫిజీషియన్ అవినాష్ పాల్గొని క్యాంపునకు వచ్చిన వారి సమస్యలను తెలుసుకొని చూసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత వివేకనంద, ఉప సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, మేనేజ్‌మెంట్ డైరెక్టర్స్ సత్యనారాయణ, ప్రభాకర్, వైద్యసిబ్బంది సర్వేశ్, పావని, సంగయ్య శ్రీలత, సునీత, రాకేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

చెట్లను కాపాడుకోవడం అందిరి బాధ్యత

నవతెలంగాణ-జుక్కల్

చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సావర్‌గావ్ ఎంపీపీఎస్ హెచ్ఎమ్ నసీర్ అన్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలకు వాటరింగ్ డే సందర్భంగా స్థానిక సర్పంచ్ కిషన్‌తో కలిసి మొక్కలకు నీటిని అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎమ్ నసీర్ మాట్లాడుతూ.. చెట్లను రక్షించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు.



నీటిని పడుతున్న ఉపాధ్యాయులు

రైతుల బంద్ సంపూర్ణం

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలో రైతు ఐక్యచరణ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం జిల్లా బంద్‌కు పిలుపునివ్వడంతో రైతులకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. అలాగే అన్ని రకాల వ్యాపార సముదాయాలు, పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. బీజేపీ మండలాధ్యక్షుడు రెడ్డిగారి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు రాములుకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, యాదగిరిగౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నేత బసవరెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

సీనియర్ బాల్‌బాడ్మింటన్ నిజామాబాద్ జిల్లాజట్టుకు శిక్షణ శిబిరం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈనెల 12వ నుండి 14 వరకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బోనకల్లు ఖమ్మం జిల్లాలో జరిగే 67వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర, బాలికల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఎంపికైన నిజామాబాద్ జిల్లా బాలికల జట్టుకు మండలంలోని దర్మారంబీ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో శుక్రవారం శిక్షణ శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈశిబిరాన్ని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి టి విద్యాసాగర్ రెడ్డి, పాఠశాల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిషన్, రీజినల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి.నీరజ, బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ లతో కలిసి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్‌లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘం సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు జోష్ణ, వినోద్, ప్రదీప్ పాల్గొన్నారు.

అబ్‌కీ బర్ కిసాన్ సర్కార్ నినాదంతో ముందుకువెళ్దాం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ అబ్ కీ బర్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ముందుకు వెళ్లి నిజామాబాద్ రూరల్ లో మళ్లీ బాజిరెడ్డి గోవర్దన్ హ్యాట్రిక్ సాధించే విధంగా టీర్ఎస్ జండా ఎగరవేయాలని శక్కరి కొండ కృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ఘన్ పూర్ గ్రామంలో జడ్పిటిసి దాసరి లక్ష్మీనర్సయ్య, సీనియర్ నాయకులు శక్కరి కొండ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం బూత్ కమిటీల నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలందరూ బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నరు. యావత్ దేశం అంత కేసీఆర్ వైపు చూస్తున్న తరుణంలో అందరం కేసీఆర్‌ను ప్రధానమంత్రి చేసేంత వరకు విశ్రమించకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దండగుల సాయిలు, పార్టీ ప్రధాన కార్యదర్శి హరికిషన్, నాయకులు,మోహమ్మద్ యూసుఫ్ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం గంగాధర్, యేన్నోళ్ల రాజు, గంగి సాయిలు, సొసైటీ డైరెక్టర్ సతీష్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పంటలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ముప్కాల్



'అగ్రికల్చర్ ఒకేషనల్' విద్యలో భాగంగా బాల్కొండ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం మండలంలోని వ్యవసాయ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒకేషనల్ ట్రైనర్ ప్రేక్షణ వరి నాట్లు ఎలా వేయాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయా పంట పొలాల్లో విద్యార్థులతో నాట్లను వేయించారు. పంటలకు రోగం వస్తే ఎటువంటి జాగ్రత్తలు, మందులు, ఎరువులను ఎలా వాడాలో తెలిపారు. రైతుల కష్టాలు ఎలా ఉంటాయో చెప్పారు. విద్యార్థులు వారి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.శంకర్, ఒకేషనల్ ట్రైనర్ ప్రేక్షణ, ఉపాధ్యాయులు సాగర్, సతీష్, శైలజ, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్‌కు నల్లవెల్లి విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈ నెల 21 నుండి 23 వరకు వరంగల్‌లో జరిగే సీనియర్ బాలుర సాఫ్ట్ బాల్ పోటీలకు ఇందల్ వాయి మండలంలోని నల్ల వెల్లి గ్రామానికి చెందిన టెక్మాల్ గంగచరన్ ఎంపికయ్యాడు. శనివారం నుండి పది రోజుల పాటు శిక్షణ ఉంటుందని సర్పంచ్ నోముల విజయ లక్ష్మి లక్ష్మారెడ్డి శుక్రవారం తెలిపారు. ఐడిసిఎంఎస్ ఛైర్మెన్ సాంబారు మోహన్ 3 వేలు, సర్పంచ్ నోముల విజయ లక్ష్మి లక్ష్మారెడ్డి వెయ్యి రూపాయల పారితోషికం అందించి , క్రీడాకారుడిని అభినందించారు. మరెన్నో పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు తీగల అశోక్,ఎడ్ల దిలీప్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీచర్‌పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

● పలు సంఘాల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కోటగిరి ఉన్నత పాఠశాల తెలుగు టీచర్ మల్లికార్జున్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టీఎస్ ఎంఆర్పిఎస్, ఎమ్మార్పీఎస్ మహిళా సంఘాలు, మాదిగ ఉద్యోగుల సంఘం, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం, పీవైఎల్, పీడీఎస్‌యూ, కేవీపీఎస్, ప్రజాసంఘాలు, మానవ హక్కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నిజామాబాద్ నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కోటగిరి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మల్లికార్జున్ అనే తెలుగు టీచర్ గణపతి చందా రాయనందుకు కక్ష పెంచుకొని పాఠశాలలోకి చొరబడి శారీరకంగా, మానసికంగా బెదిరింపులకు గురి చేశారన్నారు. ఆయన్ను ఆలయం లోకి బలవంతంగా తీసుకెళ్లి బొట్టు పెట్టి, క్షమాపణ చెప్పించిన భజరంగ్ దళ్, వీహెచ్‌పీఎస్ దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇంకోసారి ఏ దళిత ఉద్యోగులపైనా ఇలాంటి ఘటన జరిగితే అంతా ఏకమై మతోన్మాద శక్తులను తరిమి తరిమి కొడతామని హెచ్చరించారు. టీచర్ మల్లికార్జున్ కు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎం సిద్దిరాములు, మాదిగ ఉద్యోగుల విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశపురం రమేష్, గుడ్ల రాములు, మాదిగ మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షులు రాజగగన్, టీఎంఆర్పీఎస్ నాయకులు సుధాకర్, మోహన్, మహిళా నాయకులు పోశని, మహేశ్వరీ, దళిత నాయకులు బంగారు సాయిలు, సైలూ, సాయిరెడ్డి, సత్యం, గంగన్న, మొదలగువారు పాల్గొన్నారు.

(వేల్పూర్)ఆర్మూర్:కోటగిరి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు మల్లికార్జున్ పై దాడి హేయమైన చర్య అని ఉపాధ్యాయ సంఘాల నాయకులు శుక్రవారం అన్నారు. నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ పాఠశాలలోకి వచ్చి ఉపాధ్యాయుని దౌర్జన్యంగా బయటకు తీసుకెళ్లడం వంటి చర్యలను ఉపాధ్యాయ సంఘం నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారి రాజేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పెంట జలందర్, సురేష్, విజయ్ కుమార్, లింగన్న, అశోక్ ,అంకం నరేష్, పెంటన్న, మల్లేష్, శ్రీనివాస్ రవీందర్ గౌడ్, ముత్తెన్న లింబగిరి స్వామి, వినయ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

18నుంచి రిలే నిరాహారదీక్షలు

అధికారికి సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 18 నుండి రిలే నిరాహారలు దీక్షలు ప్రారంభమవుతాయని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి తెలిపారు. శుక్రవారం ఎంఈవో కార్యాలయంలో అధికారికి సమ్మెనోటీసు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదని, పెంచిన 3000 వేతనం జీవో ఇంతవరకు రిలీజ్ కాలేదని పెంచిన స్లాబ్ రేటు కూడా ప్రభుత్వము జీ వో విడుదల చేయలేదని, అక్టోబర్, నవంబర్, డిసెబర్ బిల్లులు బకాయి ఉన్నాయన్నారు. వీటికి నిరసనగా ప్రతిరోజు ఒక్క మండలం చొప్పున మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేస్తూ రిలే నిరాహార దీక్షలు జిల్లా కేంద్రంలో నిజామాబాదులో చేపడుతున్నట్టు తెలిపారు. సమావేశంలో సురేందర్ రెడ్డి ,లక్ష్మి, బుచ్చవ్వ, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలూర్ మండలంలోని దేగాం గ్రామ శివారులో మైనర్ బాలికపై లైంగిక దాడిచేసిన వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదైనట్టు శుక్రవారం పోలీసులు తెలిపారు. గ్రామ శివారులోని మహారాష్ట్రకు చెందిన ఒక కుటుంబం పని చేస్తూ ఉపాధి పొందుతుంది. అదే గ్రామంలో వరి నాట్లు వేసేందుకు బీహార్ నుంచి పలువురు ఇక్కడకు వచ్చారు. మహారాష్ట్ర కుటుంబానికి చెందిన 10 సంవత్సరాల బాలికపై బీహార్‌కు చెందిన అమర్ కుమార్ మాయ మాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఆయనపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జిల్లా హ్యాండ్ బాల్ జట్ల శిక్షణ శిబిరం



నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా హ్యాండ్ బాల్ హడాక్ కమిటీ ఆధ్వర్యంలో వారం రోజులుగా పట్టణంలో లోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్లో కొనసాగుతున్న నిజామాబాద్ జిల్లా జూనియర్ మెన్ హ్యాండ్ బాల్ జట్టు శిక్షణ శిబిరం ముగిసింది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలోని మందమర్రి లో ఈనెల 7,8,9న జరగబోయే 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ మెన్ హ్యాండ్ బాల్ పోటీల లో పాల్గొనడానికి జట్టు బయలుదేరిందని జిల్లా హ్యాండ్ బాల్ హడాక్ కమిటీ చైర్మన్ గంగమోహన్ చక్రు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అడక్ కమిటీ చైర్మన్ గంగ మోహన్ చక్రు, అప్పల గణేష్ హాజరయ్యారు. . చైర్మన్ గంగా మోహన్ చక్రు మాట్లాడుతూ ... రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచి నిజామాబాద్ జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు. పోటీల్లో పాల్గొనే జట్టు క్రీడా దుస్తులను అప్పల గణేష్ అందజేశారు. కోచ్ రాజేష్ జిల్లా హ్యాండ్ బాల్ హడక్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అడక్ కమిటీ కన్వీనర్ పింజ సురేందర్, కో కన్వీనర్ గట్టడి రాజేష్, కోచ్ రాజేశ్వర్, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేందర్, కత్తి శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత



విద్యార్థులకు క్రీడాసామాగ్రి అందజేసిన దాత

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని తుంపల్లి గ్రామ ఉన్నత పాఠశాలకు ప్రముఖ పారిశ్రామిక వేత్త వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్స్ అధినేత చిట్టాపూర్‌కు చెందిన ఏనుగు దాయానంద్ రెడ్డి హాకీ క్రీడాకారులకు 60 వేల విలువగల క్రీడా వస్తువులను శుక్రవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... జాతీయ, రాష్ట్ర స్థాయి హాకీ క్రీడలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు ప్రోత్సాహకంగా క్రీడా వస్తువులు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాల నుండి కొన్ని పాఠశాలలను ఎంపిక చేశామని, అందులో తూంపల్లి పాఠశాల ఒకటని తెలిపారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు సైర సత్యం, సర్పంచ్ పల్లె బాలామని మల్లేష్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి విదేశీ విద్యాపథకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

2022 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే మైనారిటీ విద్యార్థులకు (ముస్లీం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బుద్దిస్టు, పార్శీలు) ముఖ్యమంత్రి విదేశీ విద్యాపథకం (సీయం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం) క్రింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రతన్ రాథోడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ (ఇంజనీరింగ్) లో 80శాతం మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు పీజీలో 60శాతం మార్కులు వచ్చి పిహెచ్‌డీ చేయాలనుకునే వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. (ఆగస్టు 2022 నుండి డిసెంబర్ 2022) వరకు ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్ పొంది ఉండాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా 03.01.2023 నుండి 23.01.2023 లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం నిజామాబాద్, వెబ్‌సైట్ www.telanganaepass.cgg.gov.in సంప్రదించాలని తెలిపారు.

ఎలుకల మందు తాగిన యువకుడు మృతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మద్యానికి బానిసై ఎలుకల మందు తాగిన ఓ యువకుడు మృతిచెందాడు. ఎస్సై శ్రీకాంత్ వివరాల ప్రకారం... మండలంలోని అర్గుల్ గ్రామానికి చెందిన బోండ్ల యాకోబు(21) మద్యానికి అలవాటు పడి ఈనెల ఒకటిన ఇంట్లో నుండి 500 రూపాయలు తీసుకెళ్లాడు. మద్యం సేవించి రావడంతో తండ్రి మందలించాడు. దీంతో రెండున ఇంట్లో నుండి 500 రూపాయలు తీసుకెళ్లి ఎలుకల మందు తాగాడు. ఆయన్ను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు

26నుంచి హాత్ సే హాత్ జోడో కార్యక్రమం చేపట్టాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడో కార్యక్రమ సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 26 నుండి 60 రోజుల పాటు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త తమ పూర్తిసమయాన్ని హాత్‌సే హాత్ జోడో కార్యక్రమానికి కేటాయించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులందరూ ప్రజలలో మమేకం కావాలని తెలిపారు.వార్డు నుండి జిల్లా స్థాయి వరకు పాదయాత్రలు చేస్తూ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే పనులను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.జనవరి 26న ఒక్కొక్క బ్లాక్‌కు 150 మంది తగ్గకుండా జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని మొదలు పెట్టాలని తెలిపారు. ప్రతి బూత్‌కు ఒక వాట్సప్ గ్రూపును తయారు చేసి ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో అందరికీ పంపాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో పని చేయని డివిజన్ అధ్యక్షులను తీసివేసి కొత్త వారిని తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమానికి పిసిసి మాజీ కార్యదర్శులు రాంభూపాల్, రామకృష్ణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పగంగారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేణు రాజ్ ,జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఇర్ఫాన్ అలీ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభాకర్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్ ,జిల్లా ప్రభ గండ కమిటీ చైర్మన్ జావిద్ అక్రమ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామర్తి గోపి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

8న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలను ఖండిస్తూ సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘాలు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఈనెల 8న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఆయా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నిజామాబాద్ సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్లుగా మార్చి అభద్రతలోకి నెట్టివేసిందని, వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నదని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 8న ఇందిరాపార్కువద్ద జరిగే ధర్నాకు కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏషాల గంగాధర్, తెలంగాణ రైతు సంఘం నాయకులు శశికళ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నూర్జహాన్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ వారి అధ్వర్యంలో (ఈనెల 26 గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్పోర్ట్స్ మీట్) లో భాగంగా శుక్రవారం నాగారం లోని రాజారాం స్టేడియంలో వైద్యులకు 100మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్ , షార్ట్ పుట్ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా జిల్లా న్యాయమూర్తి, కుంచాల సునీత హాజరై, మాట్లాడుతూ.. తమ ఆరోగ్యమే కాకుండా, ప్రజలు కూడ ఆరోగ్యంగా ఉండడానికి క్రీడల పట్ల అవగానన కల్పిస్తూ అధిక సంఖ్యలో వైద్యులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనటం అభినందనీయమని అన్నారు. అనంతరం క్రీడల్లో గెల్పొందిన వారికి ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. నీలి రాంచందర్, ప్రధాన కార్యదర్శి డా. జలగం తిరుపతి రావ్, ఉపాధ్యక్షులు డా బండారు సుజాత, డా. విశాల్, డా. హరీష్ స్వామి, డా. ముత్తన్న, డా. రవీంద్ర నాథ్ సూరి, డా. చంద్ర శేఖర్ రావు, డా. వెంకటరమణ , డా. చంద్ర శేఖర్ రెడ్డి, డా. అరవింద్ రెడ్డి, డా. ఆనంద్ కుమార్, డా. శ్రీకాంత్ రెడ్డి, డా. గోవింద్, డా. నరేష్, మహిళ వైద్యులు డా. మల్లీశ్వరి, డా. ఫరిద బేగం, డా. శకుంతల, దాదాపు 60 మంది వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాటిపల్లి గంగారెడ్డి అరెస్టు అక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

కాటిపల్లి గంగారెడ్డి తొర్లికొండ పీఏసీఎస్ మాజీ అధ్యక్షున్ని జక్రాన్‌పల్లి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని దక్షిణభారత రైతు సంఘాల నాయకుడు కోటపాటి నరసింహనాయుడు అన్నారు. 1964 జతీ-శీజూచట్టం ప్రకారం ఏదైనా సొసైటీలో అక్రమాలు జరిగితే జిల్లా కోఆపరేటివ్ అధికారి దర్యాప్తు చేసి రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ కు నివేదిక ఇవ్వాలని తెలిపారు. అనంతరం కమిషనర్ ప్రాసిక్యుషన్‌కు అనుమతి ఇస్తే , అప్పుడు డీసీసీ పోలీసులకు ఫిర్యాదు చెయ్యాలని, పోలీసులు లేదా డీసీవో నోటీసు ఇచ్చి జవాబు తీసుకొని అనంతరం అరెస్టు చెయ్యాలని అన్నారు. ఇవేమీ పాటించకుండా జిల్లా కో-ఆపరేటివ్ అధికారి తనకు లేని అధికారాలు ఉపయోగించి పోలీసులను తప్పుదోవ పట్టించి కాటిపల్లి గంగారెడ్డిని అక్రమంగా అరెస్టు చేయించారన్నారు. జిల్లా కారాగారంలో గంగారెడ్డిని కలిసి వివరాలు తెలుసుకొని పరామర్శించారు. ఏ విధమైన అక్రమాలు జరగలేదు . నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్య తీసుకోలేదని, రాజకీయాల కోసం తనపై అక్రమంగా కేసు పెట్టారని తెలిపారని అన్నారు. కాటిపల్లి గంగారెడ్డిని వెంటనే విడుదల చేయాలని కోటపాటి డిమాండ్ చేశారు.

యూనివర్సిటీలో సీట్లను భర్తీ చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న 251 సీట్లను స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ , యూనివర్సిటీ అధ్యక్షులు సంతోష్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ డి.రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ లో 2022-23 విద్య సంవత్సరానికి 251 సీట్లు పీజీ, ఎల్ఎల్‌బి. బీఎడ్ లలో ఖాళీగా ఉన్నాయని అన్నారు. ప్రతి విద్యా సంవత్సరం వందల సంఖ్యలో సీట్లు ఖాళీగా ఉంటున్నాయని, ఏటా ప్రభుత్వనికి కొన్ని కోట్ల బడ్జెట్ మిగిలిపోతుందని తెలిపారు. కొన్ని కోర్సులలో సగం సీట్లు కూడా భర్తీ చేయడం లేదని, భవిష్యత్తులో సీట్లు నిండటం లేదని కోర్సులు ఎత్తివేసే అవకాశం ఉందని అన్నారు. యూనివర్సిటీలో అడ్మిషన్స్ లను బట్టి ప్రభుత్వం యూనివర్సిటీ అభివృద్ధికి బడ్జెట్ పెంచే అవకాశాలు ఉన్నాయని, వేంటనే ఖాళీగా ఉన్న పీజీ సీట్లను స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు సంతోష్, శివ సాయి, శేషు, అశ్వినాథ్ ,రఘు తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయ సుబ్బారావుకు ఘన నివాళ్లు



నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

అరుణోదయ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ సుబ్బారావుకు సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ఆర్‌భవన్, కోటగల్లిలో విప్లవ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి (ఇంచార్జి) వనమాల కృష్ణ మాట్లాడుతూ.. ప్రజా కళాకారుడు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య సుబ్బారావు నిజమైన ప్రజాకళాకారుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని అన్నారు. ఆయన మృతి అరుణోదయ సంస్థకు, విప్లవోద్యమానికి, ప్రజా కళలకు తీరని లోటన్నారు. కామ్రేడ్ సుబ్బారావు సాంస్కృతిక విప్లవ కృషిని ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న నగర కార్యదర్శి ఎం.సుధాకర్, డివిజన్ నాయకులు కిషన్, మురళి జిల్లా నాయకులు ఎం. నరేందర్, ముత్తెన్న, డి.రాజేశ్వర్, సత్తెక్క, రమేష్, సాయారెడ్డి, కిరణ్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్ తదితరులు పాల్గొన్నారు.